بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 03.10.2014 (Telugu)**

**మనము మస్జిద్ నిర్మించిన చోట నిజమైన ఇస్లాం బోధనను ప్రచారము చేయుటకు అసాధారణ మార్గములు ఏర్పడును. దైవ సహాయములు బహిర్గతమగును. నా ప్రయాణములకు కూడ అసాధారణ శుభములు అందించుట కూడ అల్లాహ్ ఉపకారమే.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 03.10.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

> "ఇస్లాం బోధనానుసారము ఇస్లాం ధర్మమునకు **రెండు** ఉద్దేశములు గలవు. **ప్రథమ ఉద్దేశము:** అల్లాహ్ అస్థిత్వము ప్రకారము అతనిని గుర్తించుట. విధేయత, ప్రేమ నియమముల ప్రకారము అతనిని ప్రేమించుట, అతని విధేయత వహించుట. **ద్వితీయ ఉద్దేశము:** అతని దాసుల సేవ, సానుభూతిలో తమ శక్తులన్నిటిని వినియోగించుట. రాజు నుండి సాధారణ మానవుని వరకు ఉపకారము చేయువాడు కృతజ్ఞత, ఉపకారముగా వ్యవహరించుట."

మరల ఇట్లనిరి. బోధనను రెండుగా ఇస్లాం విభజించెను. ఒకటి దైవ హక్కులు, రెండవది దాసుల హక్కులు. అతనిని విధేయతార్హునిగా విశ్వసించుట అల్లాహ్ హక్కు. దైవ ప్రాణులతో సానుభూతిగా వ్యవహరించుట దాసుల హక్కు. మతము వేరే అయిన కారణముగా ఒకరిని బాధించుట మంచి పద్ధతి కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన పుస్తకములు, ప్రవచనములలో మనకు మన బాధ్యత వైపు దృష్టి మల్లించే ఇట్టి అనేక ఆదేశములు, వ్యాసములు ఇచ్చినారు. అల్లాహ్ హక్కులు, దాసుల హక్కులు ఏర్పాటు చేయు అవసరము నేడు ప్రపంచానికి గలదు. ఈ బోధనను మనము ప్రపంచము ముందు ప్రవేశపెట్టినప్పుడు ప్రపంచము ఆశ్చర్యానికి లోనగును. ఇస్లాం వ్యతిరేకుల ద్వారా ముస్లిములు ఇస్లాం గురించి ఇస్లాం కఠినత్వము గల, హక్కుల ఉల్లంఘన ధర్మమని వినెదరు. దురదృష్టవశాత్తు పలు ముస్లిం వర్గములు, వ్యక్తులు చూపుచున్న ముస్లిం వర్గముల ఆచరణీయ కార్యములను తమ నిదర్శమునలకు సాక్ష్యముగా తెలుపుదురు. కునక ఇస్లాం బోధన విభాగాలను ప్రవేశపెట్టినప్పుడు వినేవారికి ఎంతో ఆశ్చర్యము కలుగును. నేను చెప్పినట్లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఖులఫాయె రాషిదీన్, అనుచరుల ఆదర్శముల ప్రకారము నిజమైన ఇస్లాంను ప్రవేశపెట్టినప్పుడు వాస్తవము స్పష్టమగును. ఈ బోధనను ఏర్పాటు చేయుటకు ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ పంపినాడు. అహ్మదియ్య సంఘము దానిని ప్రచారము చేయును,

దానిని ఆచరించుటకు ప్రయత్నించుచునని చెప్పినప్పుడు ప్రపంచపు దృష్టి మన వైపు కలుగును. ఉత్తమోత్తమ పద్ధతిలో ఈ బోధనను తెలిపి, ఆచరణీయ ఉదాహరణను వ్యక్తపరచుటకు ప్రయత్నించినప్పుడు అతి వ్యతిరేకుడు, ప్రజలు కూడ ప్రభావితమైనట్లు నేను చూచినాను. ప్రస్తుతము నేను ఈ వివరణలోకి వెళ్ళే బదులు కొద్ది రోజుల క్రితం అహ్మదియ్య సంఘము ఐర్లాండ్ ప్రథమ మస్జిద్ అధికారికంగా ప్రారంభించబడిన విషయములు తెలుపదలచితిని. అక్కడి నుండి మీరందరు నా ఖుత్బా కూడ వినియుండిరి. సాయంత్రము నిర్వహించబడిన కార్యక్రమము కూడ ప్రత్యక్ష ప్రసారము చేయబడెను. అది కూడి వినిరి కాబోలు. అందులో ఇస్లాం బోధనానుసారము కొన్ని విషయములు చెప్పితిని. సాధారణముగా ఇతరుల ముందు ఈ విషయములనే చెప్పెదను. అవి ఇతరులను అసాధారణ రీతిలో ప్రభావితము చేయును.

గాల్వే ఐర్లాండ్‌లో అక్కడికి వచ్చిన అథితులు కూడ ప్రభావితమైరి. ఇదే గాక ప్రెస్, ఇంటర్‌వ్యూలు, రాజకీయ నాయకులు, విద్యావంతులతో కూడ మాట్లాడితిని. వారు కూడ ప్రభావితమైరి. ప్రతి ఒక్కరు ఈ విషయమును వ్యక్తపరచెను. ఐరిష్ వాసులకు ప్రతికూల లేదా సానుకూల విషయమైనను నిస్సంకోచంగా చెప్పే అలవాటు గలదు. లేనిచో నచ్చని విషయమైనచో మౌనము పాటింతురు. కాని అనవసరముగా ప్రశంసించే అలవాటు వారికి లేదు. ఈ ప్రయాణపు కొన్ని విషయాలు, ప్రతిస్పందనలు నేను నేడు చెప్పెదను. వీటిని చూచి, చదివి అల్లాహ్ ప్రశంస వైపు దృష్టి కలుగును. సంఘపు పరిచయము, ఇస్లాం నిజమైన బోధనను వ్యాపింపజేయుటకు ఏ విధముగా అల్లాహ్ అనుగ్రహించుచున్నాడో తెలియును. నేనక్కడికి చేరినప్పుడు మరుసటి రోజు పార్లమెంట్ హౌజ్‌లో సభాపతి, లోక్‌సభ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశము మంచి వాతావరణములో జరిగినది. ఐర్లాండ్ జాతీయ లోక్‌సభ సభాపతితో భేటి జరిగెను. వారిట్లనిరి. నాకు జమాఅత్ పరిచయము ముందే గలదు. నేను జమాఅత్ కార్యములను సగౌరవముగా చూచెదను. జమాఅత్ ఇక్కడ చాలా చిన్నదైనను అల్లాహ్ కృపానుసారము ఎంతో క్రియాశీలకంగా నున్నది. వారితో మాట్లాడితిని. ఆఫ్రీకా దేశములలో జమాఅత్ ఏ విధముగా సేవ చేయుచున్నదో, ఆసుపత్రులు, పాఠశాలలు నిర్వహించుచున్నది. పేదలకు త్రాగు నీరు అందించుచున్నాము. ఇతర సహాయ కార్యక్రమాలు కొనసాగుచున్నవి. కులమతాలకతీతంగా ఇవన్నియు నిర్వహించబడుచున్నవని తెలిపితిని. మా పాఠశాలలో మత బోధన కూడ జరుగును. కాని ఇందులో బలవంతము లేదని తెలిపిన విషయము వారిని చాలా ఆశ్చర్యమునకు గురిచేసెను. ఒకడిట్లు ప్రశ్నించెను. అహ్మదియేతర వ్యక్తులు, విద్యావంతులు, నాయకులతో మీరు ఎప్పుడైనా చర్చించినారా ? బదులుగా నేనిట్లంటిని. ఇందుకు మేము సదా సిద్ధముగా నున్నాము. అటువంటి వేదిక మీరు ఏర్పాటు చేయగలిగినచో అందుకు మేము సిద్ధమే, కాని వారు రారని మాకు తెలుసు. తర్వాత స్త్రీల స్వాతంత్ర్యము గురించి చర్చించనైనది. వారికి వివరించగా తృప్తి చెందితిరి. వర్గపోరు గురించి కూడ షియా, సున్నీలెందుకున్నారని వారు ప్రశ్నలడిగిరి. యూదులు, క్రైస్తవులు వర్గములలో చీలిపోయిరి. అటులనే ఇస్లాంలో కూడ జరిగెను. కాని ఇస్లాంలో వీటి గురించి ముందుగానే భవిష్యవాణి చేయబడెను. అవతరించబోవు వాడు ఈ వర్గములన్నిటిని ఏకము చేయవలసి యుండెను. అందుకే ఇదే అహ్మదియ్య సంఘపు స్థాపనకు కారణము. అల్లాహ్ దయానుసారము అలాగే జరుగుచున్నది.

గాల్వే కౌంటీ డిప్యూటి మేయర్ ఇట్లనిరి. వివిధ విశ్వాసములు గల వారిని ఒక చోట సమావేశమైన దృశ్యమును చూచుట చాలా ఆనందకర విషయము. నా సందేశము ప్రేమ, శాంతిని ప్రోత్సహించే విధముగా నున్నదని, ప్రేమ పూర్వక సందేశములో ఎంత శక్తి గలదో తెలిసినది, ఇది చాలా మధురమైన వేడుక అని జాతీయ లోక్‌సభ ఉప సభాపతి మైఖేల్ పిక్అట్ అనిరి. వేడుకలో పాల్గొనిన ఒక అథితి ఇట్లనెను. నేను చాలా సంతోషముగా నున్నాను. నేనెంతో ప్రభావితమైతిని. మరొక అథితి ఇట్లనెను. ఇస్లాంతో నేడు ప్రజలు చాలా భయభ్రాంతులై యున్నారనుటలో సందేహము లేదు. కాని ఈ వేదిక మా అందరికి మతమును భరించే పాఠము తెలిపెను. నేటి వేడుకతో మేమెంతో నేర్చుకున్నాము.

మరో అథితి జీనీ మేక్లేన్ కొన్ని ముఖ్యమైన విషయములు తెలిపి నా ప్రసంగము గురించి ఇట్లనిరి. ఖలీఫా ప్రసంగము వింటున్న ప్రతి వ్యక్తి ప్రభావితమగుచున్నట్లు కనిపించెను. మరో అథితురాలు ఇట్లనిరి. ఇచ్చిన శాంతి సందేశము, జిహాద్ విశ్లేషణతో నేను చాలా ప్రభావితమైతిని. మస్జిద్ పేరే సమాజములో సానుకూల వాతావరణమును పెంచుచున్నది. ఇక్కడికి వచ్చినందుకు ఇస్లాం గురించి నాకు క్రొత్త కోణములు తెలిసినవి. గాల్వే కౌంటీ కౌన్సిలర్ టామ్ హీలె ఇట్లనిరి. మీ సందేశము ప్రపంచమంతటా వ్యాపించుగాక! మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రతినిధులు గాక! ఎడ్యుకేషన్ ఫౌండేషన్ డబ్లిన్ డిప్యూటి ప్రిన్సిపల్ అథితురాలు ఇట్లనిరి. ఈ మస్జిదుకు మర్యమ్ అని నామకరణం నాకు చాలా నచ్చినది. మర్యమ్‌కు ఇస్లాంలో ఏ స్థాయి గలదో, పవిత్ర ఖురాన్‌లో హజ్రత్ మర్యమ్ అలైహస్సలాం ఎంత ప్రశంసంచిబడిరో నాకు తెలిసినది. నా దృష్టిలో ఇస్లాంకు వ్యతిరేకముగా మాట్లాడుచున్న క్రైస్తవులందరికి ఈ విషయము చెప్పవలెను. ఇస్లాం గురించి నాకు ఇంత అవగాహన లేకుండెను. కాని ఖలీఫతుల్ మసీహ్ ప్రసంగము విని ఇస్లాం గొప్ప ప్రభావము నాపై పడెను. ఒక ప్రతికా వ్యాసకర్త శ్రీమతి భర్త వచ్చి ఇట్లనిరి. నేటి కంటే ముందు నాకు ఇస్లాం అసలే తెలియదు. నేను నేటి దినమును మొత్తం మస్జిద్ మర్యమ్‌లో గడిపినాను. ఖలీఫా ఖుత్బా ప్రసంగము, ఉపన్యాసము విన్నాను. ఇస్లాం శాంతియుత ధర్మమని నేను నిర్ణయించుకొంటిని. మరో పత్రికా వ్యాసకర్త ఇట్లనిరి. ఇస్లాం, అహ్మదియ్యత్‌ను వివరించిన ఈ ఉపన్యాసము పలువురు కఠినులు దీనిని మార్చి చెప్పినారని, ఇస్లాం శాంతిని, ఓర్పును బోధించునని తెలిసెను. ఈ ఉపన్యాసము స్పష్టమైన నిదర్శనములతో కూడి వున్నందున అవగాహన పెరిగినది.

ఐర్లాండ్ జాతీయ అసెంబ్లీ సభ్యురాలైన ఒక అథితి ఇట్లనిరి. మొదట నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నాకు చాలా మంది తెలుసు. వీరు ప్రాంతీయంగా చాలా క్రియాశీలకంగా వున్నారు. ఈ అహ్మదీయులు మా సమాజములో పెద్ద పాత్ర పోషించుచున్నారు. జమాఅత్ స్త్రీల శాఖ మాకు సహాయము అందించుచున్నది. గాల్వే కౌంటీ డివిజన్ పోలీస్ చీఫ్ సూపరింటెండెన్ట్ ఇట్లనిరి. ఇందులో పాల్గొనుట నాకో సత్కారము. ఉగ్రవాదమును అహ్మదియ్య ముస్లిం విశ్వసించదని నాకు తెలుసు. అందుకే నేడు అహ్మదియ్య సంఘము ఈ మస్జిదుకు మర్యమ్ అని పేరుపెట్టెను. చాలా అనుభవజ్ఞులైన రాజకీయ వేత్త అహ్మద్ గారిట్లనిరి. క్రీ.శ. 2010లో శంకుస్థాపన వేడుకలో పాల్గొను అవకాశము నాకు లభించినది. ఈ మస్జిద్ పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవములో పాల్గొనే అవకాశము కూడ లభించినందుకు నాకు సంతోషము గలదు. అహ్మదియ్య

జమాఅత్ ప్రేమ, శాంతి బోధనతో చాలా ప్రభావితులైనారు. మస్జిద్ సౌండ్ సిస్టమ్ కొరకు వచ్చిన కంపనీ యజమాని అయిన ఒక క్రైస్తవులు ఇట్లనిరి. నా జీవితములో ఒక మార్పు సంభవించినట్లు నేను భావించితిని. మస్జిదుకు వచ్చినందుకు నాకొక సంతృప్తి కలుగుతుంది. ఆర్టీ రేడియో చానల్ గలదు. ఆర్టీ టీ.వీ ఇక్కడ కూడ స్కైపై ప్రసారమగును. దీనిని వినే వారి సంఖ్య ఒక మిలియన్ గలదు. వారు జుమా కూడ రికార్డ్ చేసిరి. జుమా తర్వాత నా ఇంటర్వ్యూ కూడ తీసుకొనిరి. ఇస్లాం గురించి ప్రశ్నలడగుచూ ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని అను మీ నినాదము అయినందున ముస్లిం ప్రపంచములో జరుగుచున్నది మిమ్ములను కలవర పెట్టడం లేదా ? అనెను. నేనిట్లంటిని. ఎవరి హక్కు ఉల్లంఘించకూడదు, ఎవరిని హింసించకూడదని ఇస్లాం బోధించును. ఇందులో యూరప్ కూడ చేరినది. ఈ దృక్పథము పెరుగుచున్నది. సహనము, ఓర్పు వహించనిచో శాంతి స్థాపనకు సరైన ప్రయత్నములు జరగనిచో ఒక పెద్ద నాశనము మూడవ ప్రపంచ యుద్ధ రూపంలో సంభవించును. దానిని నిరోధించుట అసాధ్యమగును. దీనిని వారు తమ వార్తలలో ప్రస్తావించిరి.

ఐర్లాండ్ సదర్ జమాఅత్, ముబల్లిఘ్ ఇన్చార్జ్ ఇంటర్వ్యూ కూడ వారు తీసుకొనిరి. గాల్వే ఎఫ్.ఎమ్. రేడియో కూడ ప్రసారము చేసెను. దీనిని వినే వారి సంఖ్య లక్షా 35 వేలు. ఐర్లాండ్ జాతీయ దిన పత్రిక ఐరిష్ టైమ్స్ 29 సెప్టెంబర్ సంచికలో ముప్పావు పుటలో వార్త ప్రచురించెను. మస్జిద్ పెద్ద చిత్రముతో పాటు నా చిత్రమును కూడ ప్రచురించెను. వచ్చి ఇంటర్వ్యూ కూడ తీసుకొనిరి. ఇంటర్వ్యూ ఆధారముగా కొన్ని విషయములు వ్రాసెను. ఈ పత్రిక పాఠకుల సంఖ్య లక్షా 81 వేలు. ఇంటర్నెట్ ద్వారా 4 లక్షల 84 వేల మంది కంటే అధికముగా చూచి, చదివెదరు. మనము మస్జిద్ నిర్మించిన చోట నిజమైన ఇస్లాం బోధనను ప్రచారము చేయుటకు అసాధారణ మార్గములు ఏర్పడును. దైవ సహాయములు బహిర్గతమగును. నా ప్రయాణములకు కూడ అసాధారణ శుభములు అందించుట అల్లాహ్ ఉపకారమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ చేసిన వాగ్దానముల ప్రకారము ఈ శుభములు, సహాయములు, ప్రచార క్రొత్త క్రొత్త మార్గములు తెరుచుకుంటున్నవి. మా ప్రయత్నము అతి కొద్దిదైనను అల్లాహ్ అనుగ్రహములు అనంతము. వాటితో ప్రతి అహ్మది విశ్వాసము, నమ్మకము పెరుగును, దృఢమగును. కావలెను కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. అల్లాహ్ సత్యమును ప్రకాశింపజేయుటకు, ఈ సంస్థ సహాయములో ఇంత గట్టి ప్రయత్నము చేయుచున్నను వీరి కనులు తెరుచుకోవడం లేదు. అసత్యుల అసత్యము అల్లాహ్ సంకేతములను ఆకర్షించును. ఈ నామమాత్రపు ముల్లాల వలయము నుండి ముస్లిములు బయట పడి ఇస్లాం అందమైన బోధనను అనుసరించుచు, దానిని ప్రచారము చేయువారగుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక! ఈ ఉద్దేశమునకు అల్లాహ్ పంపిన ఇమామ్‌ను స్వీకరించుగాక! మన వారిని వీరు హతమార్చుదురు. ఒక్కడు హతమగును. కాని దీని ఫలితముగా వారికి సంతృప్తి కలుగుతుందా? రోజు కాకున్నను వారానికి వందలాది మంది వారిలో మరణించుచున్నారు. మీరు పాకిస్తాన్‌లో చూసినను నలువైపుల అశాంతి, పీడనము గలదు. మనము కూడ మన కర్తవ్యములను అత్యుత్తమ రీతిలో నిర్వహించుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక!

మీర్‌పూర్ ఖాస్‌లో హతమార్చబడిన మన ఒక అమరుని అంత్యక్రియ ప్రార్థన నేను నేడు చదివించెదను. మరో రెండు అంత్యక్రియ ప్రార్థనలు కూడ గలవు. ఒకటి ప్రత్యక్ష అంత్యక్రియ ప్రార్థన గలదు.

డా॥ అబ్దుల్ మున్‌యిమ్ గారి సతీమణి డా॥ ముబీనా కరీమ్ గారు 27 సెప్టెంబర్ తేదీన మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون గౌ॥ ఖురైషీ ముహమ్మద్ కరీమ్ గారి కూతురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ హాఫిజ్ ముహమ్మద్ అమీన్ గారి మనవరాలు. వివాహము చేసుకొని క్రీ.శ. 2000లో ఐర్లాండ్ వచ్చిరి. ఐర్లాండ్ లజ్నా జనరల్ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శిగా కూడ సుదీర్ఘ కాలము వరకు సేవ చేసే అనుగ్రహము పొందిరి. క్రీ.శ. 2009 నుండి మరణించే వరకు ఈస్ట్ రీజన్ ఉపాధ్యక్షురాలిగా తమ బాధ్యతలను నిర్వర్తించిరి.

నేను ప్రస్తావించిన అమరులు గౌ॥ ముబష్షిర్ అహ్మద్ గారు ఖోసా తండ్రి గౌ॥ ముహమ్మద్ జలాల్ గారు సెటిలైట్ టౌన్ మీర్‌పూర్ ఖాస్ గారు. తమ క్లీనిక్‌లో వైద్యము చేయుచుండగా 22 సెప్టెంబర్ రాత్రి 7.30 గం॥లకు గుర్తు తెలియని వ్యక్తులు ఫైరింగ్ చేసి షహీద్ చేసిరి. انا للہ وانا الیہ راجعون వివరాల ప్రకారము డా॥ ముబష్షిర్ అహ్మద్ మాలీ గారు దినచర్యగా రోగులను పరీక్షించుచుండిరి. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ సైకిల్ మీద వచ్చిరి. వారిలో ఒకడు క్లీనిక్ లోనికి ప్రవేశించి గౌ॥ ముబష్షిర్ అహ్మద్ గారిపై ఫైరింగ్ చేసెను. ఫైరింగ్ వలన అమరుని తల, యదలో ఐదారు తూటాలు తగిలినందున ఘటనా స్థలంలోనే మృతి చెందిరి. అమరుల షహాదత్ సమయమున క్రొత్త అహ్మదీయుల కార్యదర్శిగా సేవలందించుచుండిరి. ఇదే గాక ఉప శాఖల, జమాఅత్ పరంగా అనేక హెూదాలపై సేవలందించే అనుగ్రహము డా॥ గారికి లభించినది. డా॥ అబ్దుల్ మన్నాన్ షహీద్ గారి అధ్యక్షతన ఈ షహీద్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులుగా నుండిరి. వచ్చే క్రొత్త అహ్మదీయుల కొరకు భోజన ఏర్పాట్లు చేసేవారు. వారి వద్ద కిరాయ లేనిచో స్వంత నగదు ఇచ్చేవారు. **ప్రజాసేవ** పట్ల అధిక ఆసక్తి కలిగియుండిరి. కష్మీర్‌లో భూకంపము వచ్చినప్పుడు తమ వైద్య బృందముతో అక్కడికి పోయిరి. త్యాగము చేయుటలో మొదటి వరుసలో వుండేవారు. ఆథిత్యములో ఉన్నతులు. తమ సహచరుల, జమాఅత్ హెూదాదారులకు విందులిచ్చేవారు. అతి సాధారణ స్వభావికులు. సామూహిక నమాజ్ అలవాటు కలిగి యుండిరి. నఫిల్, దురూద్ చదివేవారు. సదా మెత్తదనముతో మాట్లాడేవారు. క్షమాగుణవంతులు, గొప్ప సద్గుణములు, గౌరవ, మర్యాదలు గలవారు. వయసు 47 సంవత్సరములుండెను. వసియ్యత్ చేసి యుండిరి.

మూడవ అంత్యక్రియ ప్రార్థన అల్‌హాజ సిస్టర్ నయీమా లతీఫ్ గారిది. గౌ॥ అల్‌హాజ్ జలాలుద్దీన్ లతీఫ్ సదర్ జాయిన్ జమాఅత్, యు.ఎస్.ఏ అన్సారుల్లాహ్ ఉపాధ్యక్షులు గారి సతీమణి. కొంత కాలము నుండి చాలా అనారోగ్యముతో బాధపడుచుండిరి. జుహ్ర్ నమాజుకు సిద్ధమగుచుండగా తమ నిజమైన అల్లాహ్ సన్నిధికి చేరిరి. వెస్ట్ వర్జీనియా యూనివర్సిటిలో విద్యాభ్యాసం తర్వాత అమెరికన్ ఆర్మీ వైద్య విభాగములో ఉచిత సేవ చేయడం మొదలు పెట్టిరి. యుద్ధము జరుగుచున్న సమయంలో గాయపడే సైనికులకు సేవలందించేవారు. సమాజములో తన బాధ్యతలను గుర్తించి, చట్టమును గౌరవించే, శాంతిని కాంక్షించే వారు. **క్రీ.శ. 1974లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. స్వయముగా చదివి విశ్వాసము,**

**విధేయతలో ఎంతో అభివృద్ధి సాధించిరి. యు.కె వార్షిక సభ క్రీ.శ. 2000 సందర్భమున హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబె రహిమహుల్లాహు తఆలాతో సమావేశమైనప్పుడు మీరు జన్మతః అహ్మదీయులుగా కనిపించుచున్నారని వారితో అనిరి. సిస్టర్ నయీమా తమ జీవితములో ఎన్నడు జుమా ప్రార్థన వదిలి పెట్టలేదు.** జమాఅత్ కార్యక్రములలో క్రమం తప్పకుండా హాజరయ్యేవారు.

ఖిలాఫత్, ఖలీఫాతో ఎంతో ప్రేమానురాగము కలిగియుండిరి. వర్తమాన ఖలీఫా విధేయతకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా అమెరికా పర్యటన సందర్భముగా ఒక యూనివర్సిటిలో ముసుగు (పర్ద) ప్రాముఖ్యత గురించి చేసిన ఉపన్యాసముతో ప్రభావితులై ముసుగు ధరించడం మొదలు పెట్టిరి. ఆ కాలములో తమ ప్రాంతములో వీరొక్కరే ముసుగు ధరించి కనిపించేవారు. అల్లాహ్ వారి అంతస్థులను పెంచుగాక! వారితో ప్రేమ, క్షమాపణతో వ్యవహరించుగాక! వారి భర్త, పిల్లలకు కూడ సహనము, ధైర్యము కలిగించి బాధను భరించుటకు అనుగ్రహించుగాక! వారి కష్టములను ఎల్లప్పుడు దూరము చేయుగాక! (ఆమీన్)

☼☼☼☼☼
☼☼☼

*Summary: Majlis Ansarullah Bharat, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

*To,*

..........................................................................................

..........................................................................................